# కాంగ్రెస్ 420 హామీలు



# కాంగ్రెస్ '420' హామీలు

2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో, రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసింది.

ఎన్నికల్లో విజయం సాధించి, అధికారంలో వచ్చిన రోజు నుండే.. రకరకాల సాకులతో కొన్ని హామీలపై వెనక్కి వెళ్ళే ప్రయత్నం మొదలుపెట్టింది. ఏవేవో కొర్రీలు పెట్టి కొన్ని పథకాలకు లబ్ధిదారులను తగ్గించే ప్రక్రియ ప్రారంభించింది.

ఈ నేపథ్యంలో.. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు గుర్తుచేసే ప్రయత్నమే ఈ బుక్‌లెట్.

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. ఆరు (13) గ్యారెంటీలు | ------------------------- | 1 |
| 2. వ్యవసాయ రంగం | ------------------------- | 2-3 |
| 3. యువత | ------------------------- | 4-5 |
| 4. విద్యా రంగం | ------------------------- | 5-6 |
| 5. అమరులు | ------------------------- | 7 |
| 6. సాగునీటి రంగం | ------------------------- | 7 |
| 7. ఎస్సీ సంక్షేమం | ------------------------- | 7-8 |
| 8. ఎస్టీ సంక్షేమం | ------------------------- | 8-9 |
| 9. బీసీ సంక్షేమం | ------------------------- | 10-12 |
| 10. మైనారిటీ సంక్షేమం | ------------------------- | 12-13 |
| 11. ఇతర సంక్షేమం | ------------------------- | 14-16 |
| 12. మహిళా సంక్షేమం | ------------------------- | 17 |
| 13. వైద్య రంగం | ------------------------- | 17 |
| 14. పారిశ్రామిక రంగం | ------------------------- | 18-19 |
| 15. గ్రామీణాభివృద్ధి | ------------------------- | 19 |
| 16. ఉద్యోగుల సంక్షేమం | ------------------------- | 19 |
| 17. గృహ నిర్మాణం | ------------------------- | 20 |
| 18. హైదరాబాద్ అభివృద్ధి | ------------------------- | 20-21 |
| 19. పర్యాటక రంగం | ------------------------- | 21 |
| 20. పర్యావరణం | ------------------------- | 21 |
| 21. ఇతర హామీలు | ------------------------- | 21-23 |

# ఆరు (13) గ్యారంటీలు

## రైతు భరోసా

1. ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ. 15,000
2. వ్యవసాయ కూలీలకు రూ. 12,000
3. వరి పంటకు క్వింటాలుకు రూ. 500 బోనస్

## గృహ జ్యోతి

4. ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్

## ఇందిరమ్మ ఇండ్లు

5. ఇల్లు లేని వారికి ఇంటి స్థలం మరియు రూ. 5 లక్షలు
6. ఉద్యమకారులకు 250 చ.గ. ఇంటి స్థలం

## మహాలక్ష్మి

7. మహిళలకు ప్రతి నెల రూ. 2,500 భృతి
8. రూ. 500 కే గ్యాస్ సిలిండర్
9. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

## యువ వికాసం

10. విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు
11. ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్

## చేయూత

12. రూ. 4,000 నెల వారీ పింఛను
13. రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా

# వ్యవసాయ రంగం

14. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ. 2 లక్షల రైతు రుణమాఫీ
15. రూ. 3 లక్షల వరకు వడ్డీలేని పంట రుణాలు
16. వ్యవసాయానికి 24 గంటల నిరంతర ఉచిత కరెంట్
17. రాయపూర్ ఏఐసీసీ రైతు తీర్మానాల అమలు
18. గత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్ విధానం తిరిగి ప్రారంభం
19. అన్ని పంటలను మెరుగైన మద్దతు ధరతో కాంగ్రెస్ ప్రభుత్వమే కొనుగోలు
20. మూతబడిన చక్కెర కర్మాగారాలు తెరిపించి, పసుపు బోర్డు ఏర్పాటు
21. వివిధ కారణాలతో పంట నష్టపోతే తక్షణమే నష్టపరిహారం అందేలా పటిష్టమైన పంటల బీమా పథకం
22. రైతు కూలీలు, భూమి లేని రైతులకు సైతం రైతు బీమా పథకం వర్తింపు
23. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పంటలకు అనుసంధానం
24. పోడు భూముల రైతులకు, అసైన్డ్ భూముల లబ్ధిదారులకు క్రయ, విక్రయాలతో సహా అన్ని యాజమాన్య హక్కులు
25. ధరణి పోర్టల్ రద్దు, దాని స్థానంలో అందరి భూములకు రక్షణ కల్పించేలా సరికొత్త రెవెన్యూ వ్యవస్థ
26. నకిలీ విత్తనాలు, పురుగు మందులపై ఉక్కుపాదం, కారకులపై పీడీ యాక్ట్ కేసులతో కఠిన చర్యలు, వారి ఆస్తులు జప్తు చేసి రైతులకు పరిహారం
27. ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా, నిర్దిష్ట సమయంలో అసంపూర్ణ ప్రాజెక్టుల పూర్తి
28. రైతు సమస్యల శాశ్వత పరిష్కారం కోసం, చట్టపరమైన అధికారాలతో రైతు కమీషన్ ఏర్పాటు
29. లాభసాటి వ్యవసాయమే లక్ష్యంగా, తెలంగాణ వాతావరణ పరిస్థితులకు అనువుగా నూతన వ్యవసాయ విధానం, పంటల ప్రణాళిక
30. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ముంపునకు గురైన రైతులకు ఆర్థిక చేయూత, ముంపుకు గురైన గోదావరి, కృష్ణా పరివాహక ప్రాంతాలలో కరకట్టల నిర్మాణం
31. యూపీఏ ప్రభుత్వం తెచ్చిన 2013 భూసేకరణ చట్టం యదావిధిగా అమలు
32. ఆదర్శ రైతు విధానాన్ని తిరిగి పునరుద్ధరించి, ప్రతి మండలానికి ఒక మార్కెట్ యార్డు ఏర్పాటు
33. వ్యవసాయ యాంత్రీకరణ కేంద్రాలను ప్రతి మండల స్థాయిలో ఏర్పాటు
34. నిర్లక్ష్యం చేసిన వ్యవసాయ సబ్సిడీలను (విత్తన సబ్సిడీ ట్రాక్టర్లతో పాటు వ్యవసాయ యంత్రాలపై సబ్సిడీ, ఎరువుల సబ్సిడీ, పురుగు మందుల సబ్సిడీ మొదలయినవి) తిరిగి రైతులకు అందచేత

35. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు ఇన్పుట్ సబ్సిడీ
36. మొక్కజొన్న పంటకు పూర్వ వైభవం
37. వరిధాన్యం కొనుగోలులో తేమ శాతం నెపంతో తరుగు తీసే విధానం రద్దు
38. వ్యవసాయ అనుబంధ రంగాలలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టుల భర్తీ
39. నానాటికీ అంతరించిపోతున్న సాంప్రదాయ పంటలను (చిరు ధాన్యాలు, పప్పు ధాన్యాలు, మరియు నూనె గింజలు) ప్రోత్సహించటానికి మద్దతు ధరతో పాటు, మార్క్ ఫెడ్ (మార్కెటింగ్) వ్యవస్థ పటిష్టపరచడం
40. హైదరాబాద్ మరియు ఇతర ప్రధాన నగర శివార్లలో కూరగాయల ఉత్పత్తి, పాడి పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు
41. ప్రస్తుత ప్రభుత్వం సేకరించిన అసైన్డ్ మరియు పోడు భూములకు పట్టా భూములతో సమానంగా నష్టపరిహారం పై పునః పరిశీలన
42. ప్రజాభిప్రాయ సేకరణతో హైకోర్టు ఆదేశానుసారం ఫార్మా సిటీలు రద్దు
43. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి వ్యవసాయరంగ అభివృద్ధి పనులలో ప్రాధాన్యత
44. పాల ఉత్పత్తిదారులకు లీటర్‌కు రూ. 5 ప్రోత్సాహకం

| తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించబోయే మద్దతు ధర వివరాలు | | | |
|---|---|---|---|
| క్ర.సం | పంట వివరాలు | ప్రస్తుత మద్దతు ధర (రూ. లు) | కాంగ్రెస్ వాగ్దానం (రూ. లు) |
| 1 | వరి ధాన్యం | 2,183 | 2,683 |
| 2 | మొక్కజొన్న | 1,870 | 2,200 |
| 3 | కందులు | 6,300 | 6,700 |
| 4 | సోయాబీన్ | 3,950 | 4,400 |
| 5 | పత్తి | 6,025 | 6,500 |
| 6 | మిర్చి | - | 15,000 |
| 7 | పసుపు | - | 12,000 |
| 8 | ఎర్ర జొన్న | - | 3,500 |
| 9 | చెరుకు | - | 4,000 |
| 10 | జొన్నలు | 2,758 | 3,050 |

# యువత

45. మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
46. రూ. 4,000 నిరుద్యోగ భృతి
47. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తొలి క్యాబినెట్ సమావేశంలోనే మెగా డీఎస్సీ.. ఖాళీగా ఉన్న అన్ని ఉపాధ్యాయ పోస్టులను 6 నెలలలోనే భర్తీ
48. మొదటి ఏడాదిలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ
49. ప్రతీ ఏడాది జూన్ 2 నాటికి అన్ని శాఖల్లోని ఖాళీలతో జాబ్ క్యాలెండర్.. సెప్టెంబర్ 17 లోపు నియామకాల పూర్తి
50. 18 ఏళ్ళు పైబడి చదువుకొనే ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్
51. యూత్ కమీషన్ ఏర్పాటు చేసి రూ. 10 లక్షల వరకు వడ్డీ లేని రుణం
52. పారదర్శకంగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు
53. ఒక్కసారి రుసుము చెల్లించి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో పేరు నమోదు చేసుకున్నట్లయితే అభ్యర్థులు ఆ సంవత్సరంలో మిగతా నోటిఫికేషన్లకు రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు
54. ప్రభుత్వ రాయితీలు పొందిన ప్రైవేట్ కంపెనీల్లో తెలంగాణ యువతకు 75% రిజర్వేషన్
55. ప్రత్యేక చట్టంతో టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసి యూపీఎస్సీ తరహాలో పునరుద్ధరణ
56. నిరుద్యోగ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సెంట్రలైజ్డ్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్
57. 7 జోన్లలో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలు
58. ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు
59. ప్రత్యేక గల్ఫ్ విభాగం ఏర్పాటుతో గల్ఫ్ ఏజెంట్ల నియంత్రణ
60. గల్ఫ్ దేశాల్లో  మెరుగైన ఉపాధి కల్పనతో పాటు, గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తగిన చర్యలు
61. పాఠశాలలు, కాలేజీలు మరియు యూనివర్సిటీలలో ఖాళీగా వున్న పీఈటీ/పీడీ పోస్టుల భర్తీ
62. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు
63. సెట్విన్ బస్‌ల విస్తరణతో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు
64. ప్రతి మండల స్థాయిలో మినీ స్టేడియం, నియోజకవర్గంలో స్టేడియం, జిల్లా స్థాయిలో స్పోర్ట్స్ అకాడమీలు
65. అన్ని ప్రభుత్వ కాంట్రాక్టులలో నిరుద్యోగ యువతకు అవకాశం
66. పారిశ్రామిక వాడలకు అనుబంధంగా ఉపాధి నైపుణ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి

67. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో విద్యార్థిని, విద్యార్థులకు పోటీ పరీక్షలకు గాను 'తెలంగాణ స్టడీ సర్కిల్స్' ఏర్పాటు

68. రూరల్ యూత్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను రూ.1,000 కోట్ల నిధిని ఏర్పాటు చేసి యువతకు స్వయం ఉపాధి

# విద్యా రంగం

69. ప్రతి విద్యార్థికి రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు

70. ప్రతి విద్యార్థి, విద్యార్థినులకు ఫ్రీ (ఇంటర్నెట్) వైఫై సౌకర్యం

71. వచ్చే 5 ఏళ్లలో ఒక నాణ్యమైన ఎడ్యుకేషనల్ హబ్‌గా తెలంగాణ

72. ప్రతి మండలానికి అధునాతనమైన సౌకర్యాలతో, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉన్నత పాఠశాల మరియు ఉచిత ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం

73. ఇంకా మెరుగైన రీతిలో ఫీజు రీఎంబర్స్‌మెంట్

74. ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనారిటీ బాల బాలికలకు ప్రస్తుత స్కాలర్‌షిప్‌లను పెంచి సకాలంలో అందచేత

75. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికులకు నెలవారీ వేతనాన్ని రూ. 10,000 లకు పెంపు

76. విదేశీ విద్యకు అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఈబీసీ వర్గాలకు రూ. 25 లక్షల ఆర్థిక సహాయం

77. విద్యారంగానికి బడ్జెట్‌లో ప్రస్తుత వాటా 6% నుండి 15% వరకు పెంపు

78. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో ఖాళీగా ఉన్న బోధనా సిబ్బంది పోస్టుల భర్తీ

79. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మూసివేసిన దాదాపు 6 వేల పాఠశాలలను తిరిగి మెరుగైన సదుపాయాలతో పునఃప్రారంభం

80. ప్రతి చిన్న గ్రామానికి ఒక ప్రైమరీ స్కూల్ ఏర్పాటు

81. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక అప్పర్ ప్రైమరీ మరియు హై స్కూల్ ఏర్పాటు

82. ప్రతి మండల కేంద్రంలో హై స్కూల్, జూనియర్ కాలేజీలను ఏర్పాటు

83. ప్రతి నియోజకవర్గం హెడ్ క్వార్టర్స్‌లో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు

84. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఒక పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజీ ఏర్పాటు

85. దశల వారీగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో బోధనా విధానం

86. ప్రతి హైస్కూల్‌లో PET టీచర్లను నియమించి ప్రతి సంవత్సరం క్రీడా పోటీలు

87. అన్ని ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలలో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీలకు రూ. 42,000, యూనివర్సిటీలలో పనిచేస్తున్న పార్ట్ టైం లెక్చరర్ల గౌరవ వేతనం రూ. 50,000

88. విశ్వవిద్యాలయాల్లోని రీసెర్చ్ స్కాలర్స్‌కి నెలకు రూ. 10,000 ఫెలోషిప్
89. ఖమ్మం మరియు ఆదిలాబాద్ జిల్లాలో నూతన విశ్వవిద్యాలయాల ఏర్పాటు
90. TS SERT ని పూర్తిగా ప్రక్షాళన చేసి సిబ్బంది నియామకం
91. ఉన్నత విద్యామండలిని పూర్తిగా ప్రక్షాళన చేసి ఉన్నత విద్యలో ప్రమాణాలు పెంపు
92. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి బడ్జెట్లోనే ప్రతి యూనివర్సిటీకి సరిపడా ప్రత్యేక నిధులు కేటాయించి, మౌలిక వసతులు, మరియు హాస్టల్ వసతుల ఆధునీకరణ
93. రాష్ట్రంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న DEO, MEO పోస్టుల భర్తీ
94. ఫీ రెగ్యులేటరీ కమిటీ ఏర్పాటు చేసి ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల నిర్ణయం
95. ప్రైవేట్ రంగంలో ఉన్న అన్ని విద్యా సంస్థలలో ప్రమాణాలను మరియ నాణ్యతను పెంపొందించే విధంగా ప్రస్తుతం ఉన్న చట్టాలకు సవరణలు
96. ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్ల సమస్యలకు పరిష్కారం
97. 67 డిగ్రీ మరియు ఇతర ఎయిడెడ్ కళాశాలలకు పూర్వ వైభవం
98. రాష్ట్రంలో ఉన్న అన్ని గురుకుల విద్యాసంస్థలను ఆధునీకరించి నాణ్యమైన విద్యతోపాటు, నాణ్యమైన భోజన సౌకర్యాలు
99. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్మెంట్ తో  పాటు, పాత బకాయిలు పూర్తిగా చెల్లింపు
100. పాలమూరు, తెలంగాణ, మహాత్మా గాంధీ, శాతవాహన యూనివర్సిటీలను ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీలుగా మార్పు
101. ఆదిలాబాద్, ఖమ్మం మరియు మెదక్ జిల్లాల్లో నూతన ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీల ఏర్పాటు
102. బాసరలోని IIIT తరహాలో 4 నూతన IIITలు
103. అమెరికాలోని IMG అకాడమీ తరహాలో ప్రపంచస్థాయి క్రీడా విశ్వవిద్యాలయం
104. పోలీసు మరియు ఆర్టీసీ ఉద్యోగుల పిల్లల కోసం వరంగల్, హైదరాబాద్‌లో 2 విద్యాలయాలను ఏర్పాటు చేసి 6వ తరగతి నుండి పట్టభద్రులయ్యే వరకు నాణ్యమైన విద్య
105. ప్రతి జిల్లాకు రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్

# అమరులు

106. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో ప్రాణాలర్పించిన యువతీ, యువకులను ఉద్యమ అమరవీరులుగా గుర్తించి, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం మరియు తల్లి/తండ్రి/భార్యకు రూ. 25,000 నెలవారీ అమరవీరుల గౌరవ పెన్షన్
107. ఉద్యమంలో పాలొన్న యువతపై నమోదైన కేసులను ఎత్తివేయడంతో పాటు, జూన్ 2న వారికి తెలంగాణ ఉద్యమకారులుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు
108. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి, గౌరవ భృతి అందచేత

# సాగునీటి రంగం

109. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి మరియు అవకతవకలపై సిట్టింగ్ హైకోర్టు జడ్జితో న్యాయ విచారణ
110. కృష్ణా నదీ జలాలలో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటా సాధన
111. పాలమూరు-రంగారెడ్డి నీటి ప్రాజెక్టుకు జాతీయ హోదాకై కృషి
112. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పూర్తి చేసి ఎగువ ప్రాంతాలైన ఆదిలాబాద్, మరియు ఇతర జిల్లాలకు నీరు
113. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అన్ని నీటి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి, హరిత తెలంగాణ సాధన
114. తెలంగాణలో ఉన్న దాదాపు 40 వేల చెరువుల నిర్వహణ మరమ్మత్తులు ప్రభుత్వం గుర్తించి వాటి బాధ్యతలు నీటి సంఘాలకు అప్పగింత

# ఎస్సీ సంక్షేమం

115. జనాభా దామాషా ప్రకారం ఎస్సీల రిజర్వేషన్లు 18 శాతానికి పెంపు
116. ఎస్సీ రిజర్వేషన్లలో ఏ, బీ, సీ, డీ వర్గీకరణ అమలుకై గట్టి చర్యలు
117. అంబేద్కర్ అభయ హస్తం పథకం కింద ఎస్సీ కుటుంబాలకు రూ. 12 లక్షల ఆర్థిక సాయం (వచ్చే ఐదేళ్లలో ప్రతి బడ్జెట్లో సరిపడా నిధులు కేటాయించి, పూర్తి స్థాయిలో పథకం అమలు)
118. ప్రభుత్వ ప్రొక్యూర్మెంట్ మరియు అన్ని కాంట్రాక్టులలో ఎస్సీలకు 18% రిజర్వేషన్లు
119. ప్రైవేట్ విద్యా సంస్థలలో మరియు ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందే ప్రైవేట్ కంపెనీల్లో రిజర్వేషన్లు

120. ఇందిరమ్మ పక్కా ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు లేని ప్రతి ఎస్సీ కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ. 6 లక్షలు అందజేత (ఐదేళ్లలో అర్హులైన ప్రతి ఎస్సీ కుటుంబానికి ఈ పథకం వర్తింపు)

121. బీఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకున్న ఎస్సీల అసైన్డ్ భూములను తిరిగి అసైనీలకే అన్ని హక్కులతో పునరుద్ధరణ

122. ప్రజా ప్రయోజనార్థం, భూసేకరణ చట్టం 2013 ప్రకారం భూములను సేకరించినప్పుడు, అసైన్డ్ భూములకు పట్టా భూములతో సమానంగా పరిహారం

123. మాదిగ, మాల, మరియు ఇతర ఎస్సీ ఉపకులాలకు కొత్తగా 3 ఎస్సీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి, ప్రతి ఏడాది ఒక్కో కార్పొరేషన్‌కు రూ. 750 కోట్ల నిధుల మంజూరు

124. విద్య జ్యోతులు పథకం ద్వారా ఎస్సీ విద్యార్థులకు

    a. పదో తరగతి పాసైతే రూ.10,000
    b. ఇంటర్ పాసైతే రూ. 15,000
    c. గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ. 25,000
    d. పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ. 1,00,000
    e. ఎంఫిల్, పీహెచ్‌డీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ యువతకు రూ. 5 లక్షలు

125. ప్రతి మండలంలో ఒక గురుకులం ఉండేలా ఎస్సీ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు

126. రీయింబర్స్మెంట్ పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టడంతో పాటు, గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివే ఎస్సీ విద్యార్థులందరికి హాస్టల్ సదుపాయం

127. విదేశాల్లోని యూనివర్సిటీల్లో ప్రవేశం పొందిన ప్రతి ఎస్సీ విద్యార్థికి ఆర్థిక సహాయం

# ఎస్టీ సంక్షేమం

128. అంబేద్కర్ అభయ హస్తం పథకం కింద ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షల ఆర్థిక సాయం (వచ్చే ఐదేళ్లలో ప్రతి బడ్జెట్లో సరిపడా నిధులు కేటాయించి, పూర్తి స్థాయిలో పథకం అమలు)

129. ప్రభుత్వ ప్రొక్యూర్మెంట్ మరియు అన్ని కాంట్రాక్టులలో ఎస్టీలకు 12% రిజర్వేషన్లు

130. ప్రైవేట్ విద్యా సంస్థలలో మరియు ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందే ప్రైవేట్ కంపెనీల్లో రిజర్వేషన్లు

131. ఇందిరమ్మ పక్కా ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు లేని ప్రతి ఎస్టీ కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ. 6 లక్షలు (ఐదేళ్లలో అర్హులైన ప్రతి ఎస్టీ కుటుంబానికి ఈ పథకం వర్తింపు)

132. బీఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకున్న ఎస్టీల అసైన్డ్ భూములను తిరిగి అసైనీలకే అన్ని హక్కులతో పునరుద్ధరణ

133. ప్రజా ప్రయోజనార్థం, భూసేకరణ చట్టం 2013 ప్రకారం భూములను సేకరించినప్పుడు, అసైన్ భూములకు పట్టా భూములతో సమానంగా పరిహారం

134. అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు

135. అర్హులైన అందరికి పోడు భూముల పట్టాల పంపిణీ

136. సమ్మక్క సారక్క గిరిజన గ్రామీణాభివృద్ధి పథకం కింద ప్రతి గూడెం, తండా గ్రామ పంచాయతీలకు ఏటా రూ. 25 లక్షలు

137. తుకారాం ఆదివాసీ కార్పొరేషన్, సంత్ సేవాలాల్ లంబాడా కార్పొరేషన్ మరియు ఎరుకుల కార్పొరేషన్లను ఏర్పాటు చేసి, ప్రతి ఏడాది ఒక్కో కార్పొరేషన్‌కు రూ. 500 కోట్ల నిధులు

138. మైదాన ప్రాంత ఎస్టీల కోసం నల్గొండ, మహబూబాబాద్, ఖమ్మం, నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లలో 5 కొత్త ఐటీడీఏల ఏర్పాటు

139. అన్ని ఐటీడీఏ కేంద్రాల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల స్థాపన

140. విద్యా జ్యోతి పథకం ద్వారా ఎస్టీ విద్యార్థులకు
    a. పదో తరగతి పాసైతే రూ. 10,000
    b. ఇంటర్ పాసైతే రూ. 15,000
    c. గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ. 25,000
    d. పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ. 1,00,000
    e. ఎంఫిల్, పీహెచ్‌డీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ యువతకు రూ. 5 లక్షలు
    f. ప్రతి మండలంలో ఒక గురుకులం ఉండేలా ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు

141. రీయింబర్స్మెంట్ పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టడంతో పాటు, గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివే ఎస్టీ విద్యార్థులందరికి హాస్టల్ సదుపాయం

142. విదేశాల్లోని యూనివర్సిటీల్లో ప్రవేశం పొందిన ప్రతి ఎస్టీ విద్యార్థికి ఆర్థిక సహాయం

143. మాదాసి కురువ - మాదారి కురువల విజ్ఞప్తుల పరిశీలన

144. ఎస్టీ జాబితాలోకి వాల్మీకి బోయలు

# బీసీ సంక్షేమం

145. కుల గణన, బీసీ కమీషన్ నివేదిక ఆధారంగా అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోపే బీసీల రిజర్వేషన్ల పెంపు
146. కొత్త స్థానిక సంస్థల్లో ప్రస్తుతమున్న బీసీ రిజర్వేషన్ 23% నుండి 42% కు పెంపు
147. పంచాయతీలు, మున్సిపాలిటీల్లో కొత్తగా 23,973 మంది బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం
148. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ
149. ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్, మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42% రిజర్వేషన్
150. బీసీ సబ్ ప్లాన్ కోసం తగినన్ని నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్‌లోనే చట్టబద్ధమైన హోదాతో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్
151. బీసీ సంక్షేమానికి ఏడాదికి రూ. 20,000 కోట్లు చొప్పున ఐదేళ్లలో రూ. లక్ష కోట్లు
152. ఎంబీసీ కులాల అభివృద్ధిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక ఎంబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ
153. అన్ని బీసీ కులాల సమగ్రాభివృద్ధికి కార్పొరేషన్ల ఏర్పాటు
154. బీసీ యువత చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు మరియు ఉన్నత విద్య కోసం రూ. 10 లక్షల వరకు పూచీకత్తు లేని, వడ్డీ లేని రుణాలు
155. అన్ని జిల్లా కేంద్రాల్లో రూ. 50 కోట్లతో కన్వెన్షన్ హాల్, ప్రెస్ క్లబ్, స్టడీ సర్కిల్, లైబ్రరీ, క్యాంటీన్లతో కూడిన ప్రొఫెసర్ జయశంకర్ బీసీ ఐక్యత భవనాలు
156. బీసీ ఐక్యత భవన్‌లో జిల్లా బీసీ సంక్షేమ కార్యాలయం
157. ప్రతి మండలంలో నవోదయ విద్యాలయాలతో సమానంగా బీసీలకు ఒక కొత్త గురుకులం, ప్రతి జిల్లాలో ఒక కొత్త డిగ్రీ కళాశాల
158. రూ. 3 లక్షల కంటే తక్కువ వార్షిక ఆదాయం గల బీసీ కుటుంబాల యువతకు ర్యాంక్‌తో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రీయింబర్స్మెంట్
159. వృత్తి బజార్ పేరుతో ప్రతి మండలంలో 50 దుకాణాల షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి, మంగలి, వడ్రంగి, చాకలి, కమ్మరి, స్వర్ణకారుల వంటి చేతివృత్తుల వారికి ఉచితంగా షాపు స్థలాలు
160. గీత కార్మికులు మరియు చేనేత కార్మికులకు ప్రస్తుతం ఉన్న 50 ఏండ్ల వృద్ధాప్య పింఛన్ అర్హత వయస్సునే మిగతా అన్ని చేతి వృత్తులు చేపట్టే వారికి వర్తింపు
161. బీసీ కార్పొరేషన్లు, ఫెడరేషన్ల కింద నమోదైన ప్రతి సొసైటీకి ఎన్నికల నిర్వహణ మరియు రూ. 10 లక్షల ఆర్థిక సహాయం

162. G. O. Ms No. Dt 19/02/2009 పునరుద్ధరణ.. BC-D నుండి BC-A లోకి ముదిరాజ్, ముత్రాసు, తెనుగు సామాజిక వర్గాలు
163. మత్స్యకార హక్కులకు సంబంధించి మత్స్యకార సామాజిక వర్గాల మధ్య పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డు ఏర్పాటు
164. ఆక్వాకల్చర్‌కు ప్రోత్సాహం, క్యాప్టివ్ సీడ్ నర్సరీలు, మార్కెటింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వంటి మత్స్య సంపద అభివృద్ధి కార్యక్రమాలు
165. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీ
166. ఈత చెట్ల పెంపకానికి ప్రతి గ్రామంలో 5 ఎకరాల భూమి కేటాయింపు
167. ఈత మొక్కలు, బిందు సేద్యం, కాంపౌండ్ నిర్మాణాలపై 90% సబ్సిడీ
168. మద్యం షాపుల లైసెన్సులలో గౌడ్లకు ప్రస్తుతమున్న రిజర్వేషన్లు 15% నుంచి 25% కు పెంపు
169. జనగాం జిల్లా పేరు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జనగాం జిల్లాగా మార్పు
170. తెలంగాణ మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు
171. యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సహించేందుకు సబ్సిడీ రుణాలు
172. జగిత్యాల, నారాయణపేట, భువనగిరిలలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ల ఏర్పాటు
173. పద్మశాలీలకు పవర్ లూమ్స్ మరియు పరికరాలపై 90% సబ్సిడీ
174. మంగళి, స్వర్ణకారులు, కమ్మరి, వడ్రంగులు, కుమ్మరులకు 90% సబ్సిడీతో టూల్ కిట్లు
175. పట్టణ ప్రాంతాల్లో షాప్‌ల ఏర్పాటుకు భూమి కేటాయింపు
176. రజక యువతకు పట్టణాల్లో లాండ్రోమెట్స్ ఏర్పాటు చేసుకునేందుకు రూ. 10 లక్షలు
177. రాష్ట్రవ్యాప్తంగా ధోబీ ఘాట్ల ఆధునీకరణ కోసం ప్రతి జిల్లాకు రూ. 10 కోట్లు
178. ముదిరాజ్ కులస్తులకు సరిపడా నిధులతో కార్పొరేషన్
179. యాదవ, కురుమ కులస్తులకు సరిపడా నిధులతో కార్పొరేషన్
180. మున్నూరు కాపు కులస్తులకు సరిపడా నిధులతో కార్పొరేషన్
181. పద్మశాలీలకు సిరిసిల్లలో నూలు డిపోలు
182. పద్మశాలి కులస్తులకు సరిపడా నిధులతో కార్పొరేషన్
183. గౌడ కులస్తులకు సరిపడా నిధులతో కార్పొరేషన్
184. నాయీ బ్రాహ్మణ (మంగళి) కులస్తులకు సరిపడా నిధులతో కార్పొరేషన్
185. విశ్వకర్మ కులస్తులకు సరిపడా నిధులతో కార్పొరేషన్
186. వడ్డెర కులస్తులకు సరిపడా నిధులతో కార్పొరేషన్
187. రజక కులస్తులకు సరిపడా నిధులతో కార్పొరేషన్

188. పెరిక (పురగిరి క్షత్రియ) కులస్తులకు సరిపడా నిధులతో కార్పొరేషన్

189. ఎంబీసీల కార్పొరేషన్‌ను పటిష్టం చేసి తగు నిధులు

190. బీసీ జాబితా నుండి తొలగించిన 26 కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చే అంశాన్ని పునఃపరిశీలన

191. సంచార జాతులకు నిధులతో కూడిన ప్రత్యేక కార్పొరేషన్

192. సంచార జాతులకు విద్య, ఉద్యోగ అవకాశాలు.. 5% రిజర్వేషన్

193. బీసీలలో సంచార జాతులను ప్రత్యేక గ్రూపుగా గుర్తించి హక్కులు

194. బీసీ విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమైన ప్రత్యేక శిక్షణ కేంద్రాలను రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ఏర్పాటు

195. బీసీ పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక రాయితీలు

196. వెనుకబడిన తరగతుల వారి అసైన్డ్ భూముల పునరుద్ధరణ, హక్కులకు పటిష్టమైన చర్యలు

197. దళారీ వ్యవస్థ లేకుండా గొర్రెల కొనుగోలుకు రూ.2 లక్షలు నేరుగా పెంపకందారు బ్యాంక్ అకౌంట్లో జమ

198. గొల్ల కురుమలను సెమీ నోమాడిక్‌లుగా గుర్తించాలని వచ్చిన విజ్ఞప్తులను సానుకూలంగా పరిశీలించి తగు నిర్ణయం

199. కేంద్ర ప్రభుత్వానికి 199. క్రీమీలేయర్ విధానాన్ని తొలగించమని సిఫార్సు

200. చేనేత ఉత్పత్తులను ఈ కామర్స్ (అమెజాన్, ఫ్లిప్‌కార్ట్) లతో అనుసంధానం

201. ప్రభుత్వానికి, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సంస్థలకు అవసరమైన వస్త్రాల తయారీ బాధ్యతను చేనేత కార్మికులకు అప్పగింత

202. చెరువులు, మత్స్య సంపదపై తెనుగు, బెస్త ముదిరాజ్‌లకు హక్కులు

203. కేరళ, తమిళనాడు మాదిరిగా తాటి, ఈత ఉత్పత్తుల బై ప్రోడక్ట్‌లను తయారు చేసేందుకు శిక్షణ

204. గీత కార్మికులు చెట్టు మీద నుండి పడి చనిపోతే ఎక్స్‌గ్రేషియా రూ. 10 లక్షలకు పెంపు... తీవ్రంగా గాయపడిన వారికి రూ. 1,00,000 ఆర్థిక సహాయం

205. నీరా తదితర ఉత్పత్తులను ప్రోత్సహించి, మార్కెటింగ్ సౌకర్యం, గీత కార్మికుల ఉపాధి పరిరక్షణ

# మైనారిటీ సంక్షేమం

206. ప్రభుత్వం ఏర్పడిన 6 నెలల్లోపు కుల గణన

207. ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యాసంస్థల్లో, సంక్షేమ పథకాల్లో మైనార్టీలతో సహా అన్ని వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు

208. మైనార్టీల బడ్జెట్ రూ. 4,000 కోట్లకు పెంపు

209. బడ్జెట్ నిధుల వినియోగాన్ని నిర్ధారించడానికి ప్రత్యేకంగా మైనారిటీల సబ్-ప్లాన్

210. నిరుద్యోగ మైనార్టీ యువతకు, మహిళలకు సబ్సిడీ రుణాలను అందించేందుకు ఏటా రూ. 1,000 కోట్లు

211. అబ్దుల్ కలాం తౌఫా-ఎ-తలీమ్ పథకం ద్వారా

   a. ఎంఫిల్, పీహెచ్‌డీ పూర్తి చేసిన ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, ఇతర మైనార్టీ యువతకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం
   b. పీజీ ఉత్తీర్ణులైన విద్యార్థులకు రూ. 1,00,000
   c. గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు రూ. 25,000
   d. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు రూ. 15,000
   e. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు రూ. 10,000

212. తెలంగాణ సిక్కు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు, వక్ఫ్ బోర్డ్, మైనార్టీ, క్రిస్టియన్ కార్పొరేషన్, హజ్ హౌస్, ఉర్దూ అకాడమీ మొదలైన మైనార్టీ సంస్థల్లో ఖాళీల భర్తీ

213. ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల నియామకానికి ప్రత్యేక డీఎస్సీ

214. ఇమామ్లు, మౌజిన్లు, ఖాదీమ్లు, పాస్టర్లు, గ్రంథిలతో పాటు మతబోధకులందరికి నెలవారీ గౌరవ వేతనం రూ. 10,000 - 12,000

215. తెలంగాణ రాష్ట్ర మైనార్టీల కమిషన్ చట్టం, 1998 సవరణ, మైనార్టీల సంక్షేమం, వివక్ష విధానాలపై తగిన మార్పులు చేసేందుకు ఏటా అసెంబ్లీలో వార్షిక నివేదిక

216. వక్ఫ్ బోర్డ్ భూముల, ఆస్తుల రికార్డులను డిజిటలైజేషన్. ఆక్రమణకు గురైన వక్ఫ్ బోర్డ్ ఆస్తుల స్వాధీనం, తిరిగి వక్ఫ్ బోర్డు కింద నమోదు.. పలు సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆర్థిక బలం

217. ముస్లిం, క్రిస్టియన్ శ్మశాన వాటికలకు రక్షణ.. భూముల కేటాయింపు

218. ఇళ్లు లేని ముస్లిం, క్రిస్టియన్, సిక్కు కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇంటి స్థలం, రూ. 5 లక్షలు

219. ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులలో వధువులకు ఆర్థిక సహాయం రూ. 1,60,000

220. సెట్విన్ పునరుద్ధరణ, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఓల్డ్ సిటీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు

221. సరిపడా నిధులతో మైనారిటీ సబ్ ప్లాన్

222. సచార్ కమిటీ సిఫార్సుల అమలు

223. ఇమాంల గౌరవ వేతనం పెంపు

224. క్రిస్టియన్ పాస్టర్లకు, గురుద్వారాలో గ్రంథిలకు గౌరవ వేతనం

225. మైనార్టీ బాల బాలికల విద్య కోసం రెసిడెన్షియల్ పాఠశాలల విస్తరణ

226. ప్రభుత్వ శాఖల్లో ఉర్దూకు ప్రాధాన్యత

227. దళిత క్రిస్టియన్ల సంక్షేమం కోసం తగిన చర్యలు

# ఇతర సంక్షేమం

228. దివ్యాంగుల నెలవారీ పెన్షన్ రూ. 6,000
229. 57 సంవత్సరాలు పైబడిన వృద్ధులందరికి (వారి సంతానం ప్రభుత్వ ఉద్యోగులైనప్పటికీ) రూ. 4,000 వృద్ధాప్య పెన్షన్
230. 50 సం. దాటిన జానపద కళాకారులకు నెలకు రూ. 3,000 పెన్షన్
231. ఒగ్గు, డప్పు కళాకారులకు నెలసరి జీవన భృతి రూ. 3,000
232. హిందూ దేవాలయాలు మరియు ఆదివాసీ, గిరిజన పూజారులకు ధూప- దీప నైవేద్యం కొరకు నెలకు రూ. 12 వేల ఆర్థిక చేయూత
233. అంగన్‌వాడీ టీచర్లకు నెలసరి వేతనం రూ. 18,000 లకు పెంచుతూ ఈపీఎఫ్ పరిధిలోకి తీసుకువచ్చి ఉద్యోగ భద్రత
234. ప్రతి ఆటో డ్రైవర్‌కు సంవత్సరానికి రూ. 12,000 ఆర్థిక సహాయం
235. 5 సంవత్సరాల లోపు ప్రాక్టీసింగ్ జూనియర్ న్యాయవాదులకు ప్రతి నెలకు రూ. 5 వేల గౌరవ భృతి
236. యువ న్యాయవాదులకు ప్రత్యేక ఇన్‌స్టిట్యూట్ ద్వారా శిక్షణ
237. బార్ కౌన్సిల్‌కు ప్రతి సంవత్సరం రూ. 100 కోట్ల కేటాయింపు
238. న్యాయవాదులకు బీమా కింద 5 లక్షల రూపాయలు
239. రూ. 100 కోట్లతో జర్నలిస్టుల సంక్షేమ నిధి
240. సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల విధానాన్ని పునఃపరిశీలన
241. సింగరేణి కార్మికుల సంక్షేమానికి, అభివృద్ధికి, భద్రతకు పటిష్టమైన చర్యలు
242. సింగరేణి కాలనీలలో ఆధునిక విద్యాలయాలు
243. సింగరేణి సంస్థ నిర్వహణలో రాజకీయ జోక్యం తగ్గింపు
244. సింగరేణి సంస్థ ప్రైవేటీకరణను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితులలోనూ అనుమతించదు
245. సింగరేణి కార్మికుల వేతనాలు నిర్ణీత సమయంలో సవరించి, చెల్లింపు
246. బీడీ కార్మికులకు 2014 పీఎఫ్ కటాఫ్ తేదీని తొలగించి చేయూత పెన్షన్
247. జీవిత బీమా, ఈఎస్ఐ పరిధిలోకి బీడీ కార్మికులు
248. అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డు
249. అసంఘిటిత కార్మికులకు, ఉదా: భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్, క్యాబ్ డ్రైవర్లకు, స్విగ్గీ, జొమాటో డెలివెరీ ఏజెంట్లకు (గిగ్, ప్లాట్‌ఫాం) సామాజిక భద్రత కల్పిస్తూ రాజస్థాన్ తరహాచట్టం అమలు

250. చిరు వ్యాపారులకు, ఫుట్‌పాత్ వ్యాపారస్తులకు, తోపుడు బండ్ల వ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణ సదుపాయం
251. పట్టణ, మున్సిపాలిటీలలో ఉన్న చిరు వ్యాపారులకు తై బజార్ పన్ను రద్దు
252. వీధి వ్యాపారులకు (స్ట్రీట్ వెండర్స్) ప్రత్యేక జోన్స్ ఏర్పాటు
253. స్టార్టప్ ఆలోచనలకు ప్రోత్సాహం
254. ఐటీ ఉద్యోగుల భద్రత కోసం కొత్త చట్టం
255. మహిళా సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల భద్రతకు ప్రత్యేక చర్యలు
256. హమాలీలకు సంక్షేమ బోర్డు
257. హమాలీలకు హెల్త్ కార్డులు మరియు ప్రతి మండల కేంద్రంలో హమాలీ నగర్‌ను ఏర్పాటు చేసి ఇండ్ల కేటాయింపు
258. అన్ని జిల్లా కేంద్రాలలో ఓల్డ్ ఏజ్ హోమ్స్
259. కేంద్ర చట్టాన్ని అనుసరించి వృద్ధుల సంరక్షణ కొరకు ప్రత్యేక బడ్జెట్
260. మాజీ సైనికోద్యోగులు మరియు పారా మిలిటరీ దళాల సంక్షేమానికి ప్రత్యేక నిధి.. ప్రభుత్వ ఇండ్ల కేటాయింపులో తగు ప్రాధాన్యత
261. న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం
262. మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు రూ. 5 లక్షల నగదు
263. న్యాయవాదులకు వారి కుటుంబసభ్యులకు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్యం అందేలా హెల్త్ కార్డులు జారీ
264. ఎస్సీ, ఎస్టీ, బీసీ, న్యాయవాదులకు గవర్నమెంట్ ప్లీడర్ (జీపీ), పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు ఏజీపీలుగా సమాన అవకాశాలు
265. 41 CRPCలో సవరణలు తీసుకొచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు
266. అర్హులైన ప్రతి ప్రాక్టీసింగ్ న్యాయవాదికి ఇండ్ల స్థలాల కేటాయింపు
267. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న హైదరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం
268. అర్హులైన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు జిల్లాల వారీగా ఇళ్ల స్థలాల కేటాయింపు
269. రిటైర్ అయిన జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం
270. జర్నలిస్టు హెల్త్ స్కీమ్‌ను జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం అందేలా హెల్త్ కార్డులు జారీ
271. ఎన్నారైలకు సంక్షేమ బోర్డు
272. గల్ఫ్ కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారం కోసం గల్ఫ్ సంక్షేమ బోర్డు

273. మరణించిన గల్ఫ్ కార్మికుని కుటుంబానికి రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా
274. విదేశాలలో ఉన్న వలస కార్మికుల సమస్యలు తెలుసుకునేందుకు టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్
275. 2016 వికలాంగుల చట్టం తెలంగాణ రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అమలు
276. ప్రభుత్వ శాఖల్లో దివ్యాంగుల రిజర్వేషన్ పాలసీని పటిష్టంగా అమలుపరచడంతో పాటు, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ
277. దివ్యాంగులకు ఆర్టీసీ బస్‌లలో ఉచిత ప్రయాణం
278. ట్రాన్స్‌జెండర్స్‌కు లింగ మార్పిడి ధ్రువీకరణ పత్రం, గుర్తింపు కార్డులు జారీ చేస్తూ సామాజిక భద్రత
279. ట్రాన్స్‌జెండర్స్‌కు వృత్తి విద్యా శిక్షణ, ఉద్యోగాల్లో అవకాశాలు
280. హోమ్ గార్డుల వేతన సవరణలతో పాటు అన్ని సమస్యలను తక్షణమే పరిష్కారం
281. పోలీస్ శాఖలో కానిస్టేబుల్స్, డ్రైవర్స్, సిబ్బందికి ప్రత్యేక ప్రోత్సాహకాలు
282. రవాణా వాహనాలపై సింగిల్ పర్మిట్ విధానం
283. రవాణా వాహనాల ఫిట్‌నెస్ చలాన్లను సంవత్సరానికి ఒకసారి సమీక్షించి సవరణ
284. ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు
285. ప్రతి పట్టణంలో ఆటోనగర్‌లు ఏర్పాటు
286. పెండింగ్‌లో ఉన్న అన్ని ట్రాఫిక్ చలాన్లపై 50% రాయితీ
287. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీన ప్రక్రియ పూర్తి చేసి, రెండు పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లింపు
288. వచ్చే పీఆర్సీ పరిధిలోకి ఆర్టీసీ కార్మికులు
289. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని వసతులు, సదుపాయాలు
290. ఆర్టీసీ బస్‌ల ఆధునీకరణ, విస్తరణ.. అధునాతనమైన సౌకర్యాలతో కొత్త సర్వీసులు
291. ఆర్టీసీ యూనియన్ పునరుద్ధరణకు అనుమతి
292. అర్బన్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమ్ 150 రోజులకు పెంచుతూ, కనీస వేతనం రూ. 350కు పెంపు
293. రేషన్ కార్డులపై సన్న బియ్యం సరఫరా
294. అర్హతకు అనుగుణంగా బీపీఎల్ రేషన్ కార్డుల జారీ ప్రక్రియ తక్షణమే ఆరంభించి, నిరంతరంగా కొనసాగింపు
295. అర్హులైన వారందరికి కొత్త రేషన్ కార్డులు
296. మినీ సూపర్ మార్కెట్లుగా అన్ని రేషన్ షాపులు
297. ప్రజా పంపిణీ రేషన్ డీలర్స్‌కు రూ. 5 వేలు గౌరవ వేతనంతో పాటు కమీషన్ పెంపు

# మహిళా సంక్షేమం

298. కళ్యాణమస్తు: ప్రతి నిరుపేద ఆడబిడ్డ వివాహానికి రూ. 1,00,000 ఆర్థిక సహాయంతో పాటు, ఇందిరమ్మ కానుకగా 10 గ్రాముల (తులం) బంగారం
299. మహిళలు అందరికీ ఆర్టీసీ బస్‌లో ఉచిత ప్రయాణం
300. మహిళల రక్షణకు పటిష్టమైన భద్రతా చర్యలు
301. డ్వాక్రా సంఘాలకు పక్కా భవనాలను నిర్మించి వడ్డీ లేని రుణాలు
302. మహిళా కమీషన్ బలోపేతం
303. స్వయం సహాయక బృందాలకు పావలా వడ్డీతో రుణాలు
304. మహిళా పారిశ్రామికవేత్తల కొరకు నైపుణ్య శిక్షణా కేంద్రంతో పాటు ప్రత్యేక నిధి
305. మహిళా పోలీసింగ్‌ని పటిష్ట పరచి గ్రామాలకు, పట్టణాలకు విస్తరణ
306. పుట్టిన ప్రతి ఆడ శిశువుకు ఆర్థిక సహాయంతో కూడిన బంగారు తల్లి పథకం పునరుద్ధరణ

# వైద్య రంగం

307. ఆరోగ్య శ్రీ పథకం అన్ని రకాల వ్యాధులకు రూ. 10 లక్షల వరకు వర్తింపు
308. ఆరోగ్య శ్రీ పథకం పరిధిలోకి మోకాలు సర్జరీ వర్తింపు
309. అత్యవసర వైద్య సేవలకు 108, 104 అంబులెన్స్‌ల ఆధునీకరణ, విస్తరణ
310. ప్రతి జిల్లా కేంద్రాలలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటు
311. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల సూపర్ స్పెషాలిటీ మరియు ప్రసూతి ఆస్పత్రులు
312. అన్ని మున్సిపాలిటీలలో 100 పడకల ఆసుపత్రులు
313. ప్రభుత్వ వైద్య కళాశాలలో బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీలను భర్తీ చేసి, నాణ్యమైన వైద్య విద్య అందచేత
314. ఆర్ఎంపీ, పీఎంపీలకు ఆరు నెలల శిక్షణ ఇచ్చి 2009 యాక్ట్ అమలు
315. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వైద్యుల, నర్సుల పోస్టులు భర్తీ
316. రాష్ట్ర బడ్జెట్‌లో ఆరోగ్య రంగ వాటా రెట్టింపు
317. బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన అన్ని ప్రభుత్వ ఆస్పత్రులను ఆధునీకరించి మౌలిక వసతులను కల్పించి, నాణ్యమైన ఉచిత వైద్యం

# పారిశ్రామిక రంగం

318. ప్రతి ఉమ్మడి జిల్లా కేంద్రంలో పారిశ్రామిక వాడలు
319. ప్రత్యేక పారిశ్రామిక విధానాన్ని తీసుకువచ్చి, చిన్న మరియు మధ్య తరగతి పరిశ్రమలకు భారీ ప్రోత్సాహకాలు
320. 2030 నాటికి తెలంగాణను 500 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి తగిన చర్యలు
321. NH 67 వెంబడి, హైదరాబాద్-మిర్యాలగూడ ఇండస్ట్రియల్ కారిడార్‌ను, నిల్వ, రవాణా మరియు ఎగుమతి సులభతరం చేస్తూ పరిశ్రమల ఏర్పాటుకు బలమైన మౌలిక సదుపాయాలతో అభివృద్ధి
322. హైదరాబాద్‌లో ఐటీఐఆర్ ప్రాజెక్టు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అయ్యేలా చర్యలు
323. హైదరాబాద్‌లో సెమీకండక్టర్ పరిశ్రమను ఆకర్షించేందుకు ఫ్యాబ్ సిటీ ప్రాజెక్టును పునః ప్రారంభం
324. ఎగుమతి ఆధారిత వృద్ధిని ప్రోత్సహించడానికి హైదరాబాద్‌లో 4 డ్రై పోర్టుల అభివృద్ధి
325. ఆటోమొబైల్ మరియు లాజిస్టిక్స్ పరిశ్రమల గమ్యస్థానంగా హైదరాబాద్ అభివృద్ధి, అనుబంధ పరిశ్రమల అభివృద్ధి మరియు ఉపాధి కోసం ప్రత్యేక దృష్టి
326. పూచికత్తు లేకుండా రుణాలను అందించడానికి MSMEల కోసం రాష్ట్ర స్థాయి క్రెడిట్ గ్యారెంటీ పథకం
327. ఏఐ & మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ మరియు బిగ్ డేటా, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ), రోబోటిక్స్, వర్చువల్ రియాలిటీ మరియు ఆగ్మెంటెడ్ రియాలిటీ, సస్టైనబుల్ ఎనర్జీలో నిమగ్నమైన స్టార్టప్‌లకు ప్రోత్సాహకాలు మరియు రాయితీలు
328. తెలంగాణలోని స్టార్టప్‌లు మరియు MSME లకు టెక్నాలజీని అప్‌గ్రేడ్ చేయడానికి కోటి రూపాయల వరకు పెట్టుబడికి 25% సబ్సిడీ
329. వరంగల్‌ను ఫిన్‌టెక్ ఇన్నోవేషన్ హబ్‌గా రూపొందించడానికి రూ. 500 కోట్లతో ఫిన్‌టెక్ టవర్ అభివృద్ధి
330. భద్రాచలం, ఆసిఫాబాద్‌లలో తేనెటీగల పెంపకం మరియు తేనె ఉత్పత్తి కోసం పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రాలు
331. పట్టుపురుగుల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు నాగర్‌కర్నూల్, జగిత్యాలలో పరిశోధన, అభివృద్ధి కేంద్రాలు
332. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ పై ఆసక్తి ఉన్న యువతకోసం నెహ్రూ మండల్ యూత్ ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటు

333. NH 44 వెంట ఆదిలాబాద్, నిర్మల్ నుండి హైదరాబాద్ వరకు ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు

334. విజయ డైరీని దేశంలోనే అగ్రగామి పాల బ్రాండ్‌గా అభివృద్ధి

# గ్రామీణాభివృద్ధి

335. MNREGS పని దినాలను 150 రోజులకు పెంచుతూ కనీస వేతనాన్ని రూ. 350 కి పెంపు

336. గ్రామ పంచాయితీ సిబ్బందికి ఉద్యోగ భద్రత, కనీస వేతనం

337. గిరిజన ప్రాంతాల్లోని PESA చట్టాన్ని సవరణలతో అమలు

338. గ్రామ పంచాయితీ వార్డు మెంబర్లకు నెలకు రూ. 1,500 గౌరవ వేతనం

339. మాజీ సర్పంచులకు, ఎంపీటీసీ సభ్యులకు మరియు జడ్పీటీసీ సభ్యులకు గౌరవ పెన్షన్

340. సర్పంచులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీల గౌరవ వేతనం పెంపుకు తగిన చర్యలు

341. 73, 74 రాజ్యాంగ సవరణ ప్రకారం మూడంచెల స్థానిక సంస్థలకు నిధులు, విధులు మరియు నిర్వహణ పూర్తి స్థాయిలో అప్పగింత

# ఉద్యోగుల సంక్షేమం

342. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒకటవ తారీఖున వేతనాలు అందేవిధంగా చర్యలు

343. సప్లిమెంటరీ బిల్లులను 15 పనిదినాల్లో చెల్లింపు

344. ప్రభుత్వ ఉద్యోగులందరికీ పెండింగ్ లో వున్న మూడు DAలు తక్షణ చెల్లింపు

345. ప్రస్తుతం ఉన్న CPS విధానాన్ని రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ విధానం (OPS) అమలు

346. ప్రభుత్వ ఉద్యోగులకు మరియు పెన్షనర్లకు ఇచ్చే DA లను సకాలంలో ప్రకటించి బకాయిలను నేరుగా ఉద్యోగస్తులకు చెల్లింపు

347. G.O 317 సమీక్షించి బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలకు పరిష్కారం

348. ఇటీవలి కాలంలో నియమించిన పంచాయితీ సెక్రటరీల సర్వీసును తక్షణమే క్రమబద్ధీకరించి పూర్తి స్థాయి వేతనాలు చెల్లింపు

349. ట్రాన్స్ఫర్ క్యాలెండర్ ద్వారా ఏటా వేసవి కాలంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల బదిలీలు

350. ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే కొత్త పీఆర్సీని ప్రకటించి 6 నెలల్లోపు సిఫారసుల అమలు

351. ఉద్యోగుల కంట్రిబ్యూషన్‌తో అన్ని రకాల జబ్బులకు, అన్ని ఆసుపత్రులలో వైద్యం అందించే విధంగా హెల్త్ కార్డ్స్ జారీ

352. ఫీల్డ్ అసిస్టెంట్లకు, ఆశా వర్కర్లకు, ఇందిరా క్రాంతి పథకం (IKP), MGNREGS ఉద్యోగులకు తక్షణమే వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత

# గృహ నిర్మాణం

353. ఇందిరమ్మ ఇండ్లు: ఇళ్ళు లేని ప్రతి పేద వారికి ఇంటి స్థలంతో పాటు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం
354. ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఉంటే నూతన గృహ నిర్మాణం కోసం రూ. 5 లక్షలు
355. ఇల్లు లేని ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఇంటి స్థలం ఉంటే నూతన గృహ నిర్మాణం కోసం రూ. 6 లక్షలు
356. తెలంగాణా రాష్ట్రాన్ని గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్ది, రానున్న 5 ఏళ్లలో ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు

# హైదరాబాద్ అభివృద్ధి

357. ఉస్మానియా ఆసుపత్రిని హెరిటేజ్ కట్టడంగా గుర్తించి పూర్తిస్థాయిలో ఆధునీకరణ
358. నాలుగు ఆధునాతన మెటర్నిటీ ఆసుపత్రులు
359. నాలుగు ఆధునాతన వెటర్నరీ ఆసుపత్రులు
360. రెండు ఆధునాతన ఈఎన్టీ ఆసుపత్రులు
361. రెండు ఆధునాతన సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రులు
362. హెచ్ఎండీఏ పరిధిలో వున్న మురికివాడల సమగ్ర అభివృద్ధి కోసం స్లమ్ డెవలప్మెంట్ అథారిటీ
363. చెత్త నిర్వహణ సక్రమంగా నిర్వహించేందుకు రీ సైక్లింగ్ యూనిట్లకు ప్రోత్సాహకాలు
364. రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాల్లో ఆధునిక మల్టీపర్పస్ పార్కులు
365. హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ఉన్న కబేళాలను ఆధునీకరించి, ఆధునిక స్లాటర్ హౌస్‌ల ఏర్పాటు
366. హైదరాబాద్ నగరాన్ని ముంపు రహిత నగరంగా తీర్చిదిద్ది నాలాల ఆధునీకరణ
367. అన్ని మురికి వాడల్లో ఉన్న పేదలకు, నీరు, విద్యుత్, డ్రైనేజీ, విద్య మరియు ఆరోగ్యం వంటి నాణ్యమైన ప్రాథమిక సేవలతో పాటు సబ్సిడీతో కూడిన సర్వీస్ కార్డులు, ఆరోగ్య కార్డులు
368. రాష్ట్రవ్యాప్తంగా పురపాలక సంఘాలు, కార్పొరేషన్లు మరియు గ్రామ పంచాయితీలలో ఆస్తి పన్ను, ఇంటి పన్ను బకాయిలపై ఉన్న పెనాల్టీ రద్దు
369. తెల్ల రేషన్ కార్డులు కలిగి వున్న యజమానుల ఇంటి పన్ను తగ్గింపు
370. గ్రేటర్ హైదరాబాద్ సహా అన్ని నగరాలు మరియు మున్సిపాలిటీలలో ప్రతి ఇంటికి 25 వేల లీటర్ల మంచి నీరు ఉచితంగా సరఫరా
371. ఎల్బీనగర్ నుండి బీహెచ్ఈఎల్ (వయా ఆరాంఘర్ - మెహదీపట్నం- గచ్చిబౌలి) రూట్లలో కొత్త మెట్రో లైన్ల విస్తరణ

372. నాంపల్లి, సికంద్రాబాద్ రైల్వే స్టేషన్, బస్ స్టేషన్లను కలుపుతూ స్కైవాక్‌లు
373. హైదరాబాద్‌లో పార్కింగ్ సమస్యని అధిగమించేలా పార్కింగ్ కాంప్లెక్స్‌లు
374. నగరపాలక మరియు మున్సిపాలిటీ కేంద్రాలలో ఆధునిక సౌకర్యాలతో బస్తీ పబ్లిక్ స్కూల్స్

# పర్యాటక రంగం

375. తెలంగాణ అటవీ ప్రాంతంలో ఎకో టూరిజం అభివృద్ధి
376. ఎంటర్‌టైన్మెంట్, థీమ్ పార్కులను హైదరాబాద్, తెలంగాణ జిల్లాలలో ఏర్పాటు
377. తెలంగాణలో అత్యంత ప్రసిద్ధి చెందిన హిందూ, బౌద్ధ, క్రైస్తవ, మహమ్మదీయ, జైన్ దేవాలయాల ప్రదేశాలలో టూరిజంను ప్రోత్సహించే విధంగా ప్రత్యేక చట్టాలు
378. చారిత్రక కట్టడాల పరిరక్షణ, టూరిజం అభివృద్ధి

# పర్యావరణం

379. వరద, విపత్తు నిర్వహణ మరియు హీట్ వేవ్ యాక్షన్ మేనేజ్మెంట్ నిర్వహణ కోసం పటిష్టమైన విధానం
380. సుస్థిరమైన పర్యావరణ వ్యవస్థ కొరకు చర్యలు
381. కొత్తగా నిర్మించే ప్రతి వాణిజ్య మరియు గృహ నిర్మాణాలలో ఇంకుడు గుంతలు
382. చెట్ల సంరక్షణ కోసం గ్రామాల్లోని ప్రజలను స్వచ్ఛంద వాలంటీర్లుగా గుర్తించి వారికి గౌరవ వేతనం చెల్లింపు
383. ప్లాస్టిక్‌ను నియంత్రించి జనపనార, గోగునారతో తయారయ్యే బట్ట సంచుల తయారీకి ప్రోత్సాహం
384. పీసీబీని ఆధునీకరించి వాతావరణ కాలుష్య నివారణలో మరింత మెరుగ్గా సేవలు అందించే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు విభాగం ఏర్పాటు

# ఇతర హామీలు

385. ఈబీసీల కొరకు ప్రత్యేక సంక్షేమ బోర్డు
386. ఆర్యవైశ్య కులస్తులకు సరిపడా నిధులతో కూడిన కార్పొరేషన్
387. రెడ్డి కులస్తులకు సరిపడా నిధులతో కార్పొరేషన్
388. ఈబీసీ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలు, స్కాలర్షిప్‌లు పెంపు

389. బ్రాహ్మణ కార్పొరేషన్‌కు నిధులు రెట్టింపు

390. తెలుగు, ఉర్దూ భాషాభివృద్ధికి వాటి అకాడమీలకు ప్రత్యేక నిధులు

391. తెలంగాణ మాండలికాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలు

392. ప్రతి ఉమ్మడి జిల్లా కేంద్రంలో రవీంద్ర భారతి లాంటి కల్చరల్ కన్వెన్షన్ సెంటర్లు

393. కళాకారులకు జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన శిక్షణ శిబిరాలు

394. చలనచిత్ర అభివృద్ధికి కొత్త స్టూడియోల నిర్మాణానికి ఆర్థిక సహాయంతో పాటు స్థలాలు

395. చిత్రపురి కాలనీలో జరిగిన అక్రమాలపై విచారణ

396. నిజమైన చలనచిత్ర కార్మికులకు న్యాయం

397. ప్రతి మండల కేంద్రంలో ఓపెన్ ఎయిర్ థియేటర్

398. అన్యాక్రాంతమైన దేవాలయాలు, మసీదులు, చర్చిల భూముల పరిరక్షణకు ప్రత్యేక చట్టం

399. సమ్మక్క సారలమ్మ ఉత్సవాలను జాతీయ పండుగగా గుర్తింపు

400. ప్రస్తుత ఎక్సైజ్ విధానాన్ని పునః పరిశీలించి పాలసీలో అవసరమైన సవరణలు

401. బెల్టు షాపులు పూర్తిగా రద్దు

402. గుడుంబా, కల్తీ కల్లు , డ్రగ్స్ సరఫరాపై కఠిన చర్యలు, నియంత్రణ

403. ప్రతి జిల్లా ఆసుపత్రిలో మత్తు బానిసలకు పునరావాస కేంద్రాలు (రిహాబిలిటేషన్ సెంటర్స్)

404. ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ మరియు ఆధునీకరణ కోసం ప్రత్యేక నిధులు

405. భూతగాదాలు మరియు భూవివాదాలు లేని పారదర్శకమైన ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా ప్రతి భూ యజమానికి పూర్తి హక్కు

406. నిషేధిత జాబితాలో చేర్చిన పట్టా భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో తొలగిస్తాం

407. ధరణి స్థానంలో భూమాత పోర్టల్‌ను ప్రవేశ పెట్టి సమగ్ర భూకమతాల సర్వే ఆధారంగా భూ హక్కులు కోల్పోయిన రైతులందరికి న్యాయం

408. కోనేరు రంగారావు ల్యాండ్ కమిటీ సిఫార్సులు అమలు

409. భూకమతాల సర్వే చేసి ప్రతి రైతుకు భూధార్ కార్డు

410. ల్యాండ్ కమీషన్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ భూములను పరిరక్షించి,పౌరుల భూ హక్కులను కాపాడేందుకు రెవెన్యూ ట్రిబ్యునల్ ఏర్పాటు

411. భూ సంస్కరణల ద్వారా గత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన దాదాపు 25 లక్షల ఎకరాలపై పూర్తి స్థాయి భూ హక్కులు

412. కోతుల సమస్య నివారణకు ప్రతి జిల్లాలో స్టెరిలైజేషన్ (సంతాన నిరోధక) కేంద్రం ఏర్పాటు

413. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాదిరిగా ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రతి రోజూ ప్రజా దర్బార్ నిర్వహణ

414. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజాదర్బార్ నిర్వహణ

415. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన వివిధ కుంభకోణాలు, అవినీతి ఆరోపణలపై రిటైర్డ్ హైకోర్ట్ న్యాయమూర్తిచే విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు

416. పౌరసేవల హక్కుల చట్టాన్ని తీసుకు వచ్చి ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కొరకు ఒక సమగ్రమైన పోర్టల్‌ను ఏర్పాటు చేసి , ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పారదర్శకంగా పరిష్కారం

417. ప్రజా ఫిర్యాదుల కొరకు అందుబాటులోకి ఒక టోల్ ఫ్రీ నంబర్

418. అన్ని ప్రభుత్వ పథకాల అమలు కోసం గ్రామీణ వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు

419. జిల్లాల, మండలాల పునర్వ్యవస్థీకరణ పరిశీలించి నూతన జిల్లాలు, మండలాల ఏర్పాటు

420. కొత్తగా ఏర్పాటు చేసే ఒక జిల్లాకు స్వర్గీయ పీవీ నరసింహారావు గారి పేరు

భారత రాష్ట్ర సమితి